ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 096 ఆదివారం 25-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

నూతన క్రిమినల్ చట్టాలపై సాయుధ దళాల సిబ్బందికి శిక్షణ..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తెలంగాణ రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ సూచన మేరకు, వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని సాయుధ బలగాల సిబ్బందికి నూతన క్రిమినల్ చట్టాల పట్ల అవగాహన కల్పించుటకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐ.పి.ఎస్. కార్యాచరణ చేపట్టా రు. వరంగల్ పోలీస్ కమిషన రేట్ పరిధిలో సాయుధ బల గాల విబాగంలో కానిస్టేబుల్ నుండి కమాండెంట్ వరకు గల మొత్తం 971 సిబ్బందిని 20 బ్యాచ్ లు గా విభజించి, రోజుకు ఒక బ్యాచ్ చొప్పున మడికొండ లోని కమిషనరేట్ పోలీస్ శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇచ్చుటకు ప్రణాళికా రూపొం దించారు. అందులో భాగంగా శనివారం మొదటి బ్యాచ్ కి పోలీస్ శిక్షణ కేంద్రం వైస్ ప్రిన్సిపల్, ఎసిపి రమణబాబు పర్యవేక్షణలో శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా సిబ్బందికి నూతన చట్టాల పైన అవగాహన, ఎఫ్ఐఆర్ నమోదు, అరెస్టు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నేర స్థలంలో సాక్షాదారాల సేకరణ, ధర్నాల నిర్వహణ, ముందస్తు అరెస్టులు, నేరాల విభజన, మహిళలపై జరిగే నేరాలు, టెర్రరిస్టు చట్టాలు, సైబర్ నేరాలు, నేర విచారణలో పోలీసులకు ఉన్న అధికారాలు మొదలగు అంశాల పట్ల శిక్షణనిచ్చారు. ఈ కార్య క్రమంలో చీఫ్ లా శిక్షకులు ఇన్స్పెక్టర్ సూర్యప్రకాశ్, సహాయక లా శిక్షకులు సబ్-ఇన్స్పెక్టర్ లు విజయ్, దేవేందర్, ఆర్ఐ ఉదయ బాస్కర్, ఆర్ ఎస్సై రమేష్ మరియు శిక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్లు అందరూ తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలి..

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కేఎల్ఎన్ కన్వెన్షన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ గ్రేటర్ వరంగల్ 1వ, 2వ, 65వ, 66వ డివిజన్లు మరియు హసన్ పర్తి రూరల్ మండలం మరియు ఐనవోలు క్యాంప్ కార్యాలయం నందు ఐనవోలు మండల పరిధిలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియపై 100 ఓట్ల బాధ్యులు మరియు ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వర్ధన్న పేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకు నేందుకు అర్హులైన గ్రాడ్యు యేట్స్ లను గుర్తించి, కొత్త ఓటరు నమోదులు పెద్ద సంఖ్యలో జరిగేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్య క్రమంలో వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి మసూద్ మరియు డివిజన్ల మరియు హసన్ పర్తి, ఐనవోలు మండల ముఖ్య నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిధులతో గట్టేపల్లిలో బోర్వెల్ ప్రారంభం

ఎంపీ వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఎంపీ నిధుల నుంచి మంజూరైన రెండు లక్షల రూపాయల వ్యయంతో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గట్టేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న హనుమాన్ దేవాలయానికి ఏర్పాటు చేసిన బోర్‌వెల్ మోటార్‌ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఆలయానికి వచ్చే భక్తులకు, దేవాలయ అవసరాలకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ బోర్‌వెల్ మోటార్‌ను ఏర్పాటు చేశారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి నీటి సౌకర్యం కల్పించేందుకు ఎంపీ నిధుల నుంచి రెండు లక్షలు మంజూరు కావడంతో బోర్‌వెల్ మోటార్‌ను ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు. దీంతో ఆలయ అవసరాలకు నీటి సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలోఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్, గట్టేపల్లి గ్రామ సర్పంచ్ గుండేటి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మూల సత్యం, మత్స్య పారిశ్రామిక సంఘం గ్రామ అధ్యక్షుడు ఐలవేణి వీరస్వామి, ఈర్ల రమేష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.హనుమాన్ దేవాలయానికి బోర్‌వెల్ మోటార్ మంజూరు చేసిన గడ్డం వంశీకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సహకరించిన ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీరటి శంకర్‌కు ఆలయ కమిటీ సభ్యులు . ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పన కు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు..

నిర్ణీత గడువులోగా జగిత్యాల మెడికల్ కాలేజ్ పనులు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల్

జగిత్యాలలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కళాశాల భవనం, హాస్టల్ బ్లాక్, కిచెన్, తరగతి గదుల నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ... కళాశాల నిర్మాణ పనుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మెడికల్ కాలేజ్ అందుబాటులోకి వస్తే జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ... వైద్య కళాశాల ఏర్పాటుతో స్థానిక విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు..

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల్

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడం, సామాజిక బాధ్యతను గుర్తుచేయడం, ప్రజాసేవ పట్ల నిబద్ధతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజానుకూల పోలీసింగ్‌పై అవగాహన కల్పించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ పోటీలను రెండు విభాగాలుగా నిర్వహించారు.

మొదటి విభాగంలో భాగంగా పోలీస్ కానిస్టేబుల్ నుంచి అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) హోదా వరకు ఉన్న సివిల్, ఆర్మ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందికి కింది అంశాలను కేటాయించారు.

1.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఎలాంటి సేవలను ఆశిస్తారు.

2. పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర ఏమిటి? సోషల్ మీడియాకు బానిస కాకుండా వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవడం ఎలా?

రెండో విభాగంలో భాగంగా సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ), రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఆర్ఎస్ఐ) మరియు ఆపై హోదాల్లో ఉన్న అధికారులకు కింది అంశాలను కేటాయించారు.

. పౌరుల నుంచి గౌరవం, ఆదరణ, సద్భావన పొందేందుకు పోలీసులు ఎలాంటి కృషి చేయాలి?

2. క్షేత్రస్థాయిలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఎలా..

ఈ వ్యాసరచన పోటీల ద్వారా పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆలోచనలు, అనుభవాలు, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళు , ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అనుసరించాల్సిన విధానాలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచే అవకాశం కల్పించారు.



51వ డివిజన్లో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ నమోదు సెంటర్ ప్రారంభోత్సవం..

అతిథులుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి..

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి



ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

వరంగల్ పశ్చిమ నియోజక వర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సూచన మేరకు 51 వ డివిజన్లో ఎమ్మెల్సీ పట్టబద్రుల ఓటర్ నమోదు సెంటర్ ను కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించడం జరిగింది. డివిజన్లోని జిల్లా కోర్టు వెనుక ఉచిత నమోదు సెంటర్ ను, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, కో కన్వీనర్ బోడ డిన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు తోట రాజ్ కుమార్, ఎండి అబ్దుల్ కరీం, ఏ అశోక్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు చాడ నేపాల్ రెడ్డి, కొండ నాగరాజు, లౌడియా రవి నాయక్, కంద మల్ల సాయి రాం యాదవ్, స్టేట్ లీగల్ సేల్ వైస్ ప్రెసిడెంట్, నల్ల మహాత్మ, సీనియర్ అడ్వకేట్ నీలం శ్రీధర్ రావు, పొలసాని అనిల్ రెడ్డి, చంద్రమౌళి మరియు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పట్టభద్రులు విధిగా తమ పేరును నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.

నాగపురి కార్తీక్‌కు సన్మానం

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

ఢిల్లీలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో రెండు గోల్డ్ మెడల్స్,రెండు సిల్వర్ మెడల్స్ సాధించిన వరంగల్ జిల్లా స్థానిక రంగశాయిపేట ప్రాంతానికి చెందిన నాగపురి శ్రీనాథ్ గారి కుమారుడు నాగపురి కార్తీక్ కు శనివారం రోజున కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు కోలా రాము. బక్కి శ్రీధర్, కర్రె రాజ్ కుమార్, దామర కొండ నిరంజన్ లు వారి స్వగృహానికి వెళ్లి నాగపురి కార్తీక్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి కార్తీక్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



బాలాజీ నగర్ డివిజన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం..

ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్‌పల్లి)

నియోజకవర్గం పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి--మహబూబ్‌నగర్--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బి. సంజీవరావు హాజరయ్యారు.

అలాగే బాలాజీ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల జశ్వంత్ రావు (దేశాల్), క్రిస్టియన్ మైనారిటీ కోఆర్డినేటర్ మేకల మైఖేల్, ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన విట్టల్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ, పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో విద్యావంతుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



ముద్దిరాజులను బీసీ ఏలో చేర్చాలా ప్రతిపాదనను సీఎం ఉపసంహరించుకోవాలి..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలో శనివారంహౌహా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో సంఘ భవనంలో పత్రిక సమావేశం జరిగింది ఈ సమావేశంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పట్టణ అధ్యక్షులు పర్రె శంకర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రిహౌహౌముదిరాజులను బీసీఏలో చేర్చాలని ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు వారిని ముద్దిరాజులను బిసి డీ నుండి ఏలోకి మార్చడం ద్వారా బీసీలు ఏ లో ఉన్న 58 కులాలు నష్టం జరుగుతుందని కావున మెట్పల్లి మత్స్య పరిశ్రమక సహకారహౌహౌసంగం ద్వారా ముద్దిరాజులను బీసీ ఏలో చేర్చాలా ప్రతిపాదనను విరమించుకోవాలని ముఖ్యమంత్రికి వినతి చేస్తున్నామని అలాగే దీని ద్వారా బీసీఏ లో ఉన్న 58 కులాలు ఆందోళన చెందుతున్నారని దీనిపై బిసి ఏ లో ఉన్న అన్ని కులాలను కలుపుకొని నిరసనలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక పట్టణ అధ్యక్షులు పర్రె శంకర్ ఉపాధ్యక్షులు కుడుముల సాయన్న కార్యదర్శి ఆర్మూర్ గంగన్న మాన్కాల పోచయ్య పర్మిహౌహౌనరసయ్య మగ్గిడి సురేష పారిపెల్లి కిషన్ పారిపెల్లి రమేష్ ఆర్మూర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

అఖిలభారత అయ్యప్ప ధర్మప్రచార సభ.. పోస్టర్ ఆవిష్కరణ..



ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 13 2026 ఆదివారం రోజున నిర్వహించబోయే అయ్యప్ప మహా సంగమం (మహా పడిపూజ) కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ భాగంగా ప్రెస్క్లబ్లో మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. దీనిలో భాగంగా.. 25 అక్టోబర్ ఆదివారం జరగబోయే గురు సమ్మేళన కార్యక్రమానికి, విశిష్ట అతిథిగా శబరిమల మున్ మేల్ శాంతి మురళి నంబూద్రి, ముఖ్య అతిథి శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయం ప్రధాన అర్చకులు శేషు శర్మ, అయ్యప్ప దేవాలయం ప్రధాన అర్చకులు అనంత పద్మన వశర్మ , భద్రకాళి అయ్యప్ప దేవాలయం ప్రధాన అర్చకుడు సుబ్రహ్మ ణ్యం శర్మ, ఈ కార్య క్రమానికి విచ్చేసి, డిసెంబర్ 13న జరిగే అయ్యప్ప మహా సంఘం పోస్టర్ను రేపు జరగ బోయే గురు సమ్మేళన కార్యక్రమం లో సత్యం కన్వెన్షన్ (కాకతీయ గౌడ భవన్) లో ఆవిష్కరిస్తారు. ఏబీఏపీ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఈరోజు ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన డిసెంబర్ 13 2026 నా జరిగే అయ్యప్ప మహా సంఘం తెలంగాణ రాష్ట్రం హనుమ కొండ జిల్లాలో మొదటిసారిగా చేస్తున్న ఈ కార్యక్రమాని మా అదృష్టంగా భావిస్తున్నాము. కార్యక్రమానికి మా, ఏ బి ఏ పి రాష్ట్ర అధ్యక్షు డు పుల్లం రాజు, జాతీయ కోశాధికారి రవిరాజు. స్టేట్ సెక్రటరీ దూశెట్టి భాస్కర్ , స్టేట్ పిఆర్ఓ బయాన సంతోష్ కుమార్,, హనుమ కొండ జిల్లా కమిటీ సెక్రటరీ గంగారం బాలరాజు, కోశాధికారి ఇనుగాల సుదర్శన్, హనుమకొండ జిల్లా అన్న ప్రసాద్ వితరణ ఇంచార్జ్ కంకటి సాగర్ గౌడ్, వీఆర్వో ఆగపాటి అజయ్, వాలంటరీ కమాండర్ ప్రమోద్, ఫైనాన్స్ సెక్రటరీ కొండా శ్రీనివాస్, పసుపుల జితేందర్, సిహెచ్ భాస్కర్, డి కాంతారావు,డి నరసయ్య, జక్కుమధు కృష్ణ గౌడ్, ప్రవీణ్, శ్యామ్ మొదలు వారు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం.. ఉద్యోగుల సమ్మె ప్రభావం లేకుండా ప్రజలకు వైద్య సేవలు కొనసాగాలి : డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య, ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముప్పారం గ్రామంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించి, అక్కడ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లు,ఆరోగ్య కార్యక్రమా లకు సంబంధించిన వివరాలను తనిఖీ చేసి,ప్రజలకు అందిస్తు న్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్యం, ఆరోగ్య పరీక్షలు, మాతా శిశు సంరక్షణ ఆరోగ్య సేవలు, వ్యాధుల నివారణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు సక్రమంగా కొనసాగుతున్నా యా లేదా అనే అంశాలను పరిశీలించారు.ప్రస్తుతం జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు సమ్మె నిర్వహిస్తు న్నప్పటికీ, ప్రజలకు అందించా ల్సిన వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య సేవలు నిరంతరాయంగా అందేలా చూడాలని,రోగులు ఇబ్బందు లు పడకుండా సేవల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వైద్య సేవల కోసం ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు సకాలంలో వైద్య సహాయం అందించాలని డాక్టర్ అప్పయ్య గారు సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో రికార్డులను సక్రమం గా నిర్వహిస్తూ, ప్రజలకు అందించే సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశిం చారు.

కన్నెపల్లి పంపుహౌస్‌ను సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

కాళేశ్వరం ప్రాజెక్టుపై క్షేత్రస్థాయి పరిశీలన.. ప్రభుత్వ తీరుపై ప్రశ్నలు..



మహాదేవపూర్ ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కన్నెపల్లి లక్ష్మీ పంపుహౌస్‌ను శనివారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు సందర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితులు, గోదావరి జలాల వినియోగం, సాగునీటి అవసరాలపై వారు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ పర్యటనలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, పద్మారావు, కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు, సబితా ఇంద్రారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్సీలు శంబీపూర్ రాజు, దాసోజు శ్రవణ్, సురభి వాణిదేవితో పాటు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, సీనియర్ నాయకులు, జక్కు రాకేష్, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన కన్నెపల్లి పంపుహౌస్‌ను సందర్శించిన నాయకులు ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితులు, పంపింగ్ వ్యవస్థ, గోదావరి జలాల వినియోగానికి సంబంధించిన అంశాలను పరిశీలించారు. తెలంగాణ రైతాంగానికి సాగునీరు అందించడంలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యతను వారు ప్రస్తావించారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు నిర్వహణ, నీటి వినియోగంపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించడంతో పాటు రైతుల సమస్యలపై తమ గళాన్ని వినిపించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. కన్నెపల్లి పంపుహౌస్ వద్ద జరిగిన ఈ పర్యటనతో కాళేశ్వరం ప్రాజెక్టు అంశం మరోసారి రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

థాంగ్-టా విజేతలకు కలెక్టర్ అభినందన.. జాతీయ స్థాయికి సనా తబసూమ్, మనోజ్ కార్తి ఎంపిక..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

రాష్ట్రస్థాయి థాంగ్-టా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ విభాగాల్లో పతకాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు.జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సనా తబసూమ్, మనోజ్ కార్తిని ప్రత్యేకంగా ప్రశంసించారు.ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి థాంగ్-టా పోటీల్లో అండర్-17 బాలుర విభాగంలో మనోజ్ కార్తి (-48 కిలోలు) బంగారు పతకం సాధించాడు. సంప్రిత్ (-52 కిలోలు), అద్వైత్ (-56 కిలోలు), సాత్విక్ (-75 కిలోలు) రజత పతకాలు గెలుచుకున్నారు.అండర్-17 బాలికల విభాగంలో కృషిక (-75 కిలోలు) రజతం, శ్రీ వర్షిణి (-48 కిలోలు) కాంస్య పతకం సాధించారు. అండర్-14 బాలికల విభాగంలో సనా తబసూమ్ (-41 కిలోలు) బంగారు పతకం కైవసం చేసుకుంది. విద్యార్థుల విజయాల పై పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ , ఉపాధ్యాయులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి లోనూ రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ, వ్యాయామఉ పాధ్యాయులు సత్యనారాయణ,సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడి ముందు రోడ్డు వెడల్పు పనులు పరిశీలన

శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

గుడి ముందర చేపట్టబోయే 80 ఫిట్ల రోడ్ల వెడల్పు పనులను విద్యుత్ స్తంభాల తొలగింపు పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగితెలుసుకున్నారు రోడ్డు విస్తరణ పనుల సమయంలో ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ సిబ్బంది కూడా స్తంభాలు వైర్ల తొలగింపు పనులను అధికారుల సమన్వయంతో జాగ్రత్తగా తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రమాదాలు చోటు చేసుకోకుండా భద్రత ప్రమాణాలు పాటించాలని విద్యుత్ సిబ్బందికి సూచించారు..

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు చేపట్టాలని రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమన్నారు. వారి వెంట మేనేజర్ సంపత్ రెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ సుకుమార్, విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ రిపోర్టర్ సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన సత్యనారాయణ గౌడ్..



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని దొంతుల వాడ ప్రాంతానికి చెందిన స్థానిక సీనియర్ రిపోర్టర్ పోతరాజు సమ్మయ్య, వాళ్ల మాతృమూర్తి పోతరాజు వెంకటమ్మ ఈనెల 20 తారీకు మరణించగా శనివారం సత్య న్యూస్ తెలుగు ప్రతినిధి తాటి.సత్యనారాయణ గౌడ్ పోతరాజు వెంకటమ్మ చిత్రపటానికి పూలు అక్షతలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నతనంలో వారితో ఉన్న సన్నితం బంధుత్వాన్ని పాత జ్ఞాపకాలను వారి నాన్నగారు రామన్నతో కుటుంబ సభ్యులతో గుర్తు చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక కేడీసీ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పోతరాజు సతీష్ పాల్గొన్నారు

మరణించిన ఆటో యూనియన్ సభ్యుడు పరశురాం కుటుంబానికి ఆర్థిక సహాయం..



డి సుధాకర్ ప్రత్యక్షసాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో శనివారం ఆటో యూనియన్ అసోసియేషన్ బస్ డిపో చౌరస్తా వారి ఆధ్వర్యంలో ఇటీవల ఆటో యూనియన్ సభ్యుడైన మామిడిపల్లి పరశురాం ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది వారి కుటుంబానికి ఆటో యూనియన్ అసోసియేషన్ వారు 5000 రూపాయలు జేఏసీ తరపునహౌహా25 కిలోల బియ్యం ఆయన కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు రంగు సంపత్ గౌడ్ మాట్లాడుతూ ఆటో యూనియన్ సభ్యులు ప్రమాదవశాత్తు కానీ అనారోగ్యంతో గాని మరణిస్తేహౌహాయూనియన్ తరపున ఆర్థిక సహాయం చేస్తామని వారి కుటుంబానికి కొంతమేర చేసినట్లు అవుతుందని అన్నారుహౌహాఈ కార్యక్రమంలోహౌహాగౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ పూదారిహౌహౌనర్సాగౌడ్ అధ్యక్షులు రంగు సంపత్ గౌడ్ కనకయ్య బుచ్చయ్య గంగాధర్ పోచయ్య రాజయ్య జగదీశ్వర్ మహేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కల్వర్టు, డ్రైనేజి పనులను పరిశీలించిన చైర్ పర్సన్..

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

పట్టణంలోని రాజీవ్ చౌక్ లో నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు డ్రైనేజి పనులను శనివారం చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి రాజా రమేష్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కల్వర్టు డ్రైనేజి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు.. బిఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ ప్రయాణికులు దారి మళ్లించిన విషయం గమనించి ప్రయాణించాలని తెలిపారు. మూడు రోజులు ప్రజలకు కొంత ఇబ్బంది ఉంటుందని ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. డ్రైనేజ్ వాటర్ పోవడానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో



బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామిడి కుమార్, యూత్ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, నస్పురి శివకుమార్ దుకాణ యజమానులు తదితరులు పాల్గొన్నారు.


పూసల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయండి..

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ నగర్ శ్రీ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 25వ తేదీన (ఆదివారం) జరగబోయే 'పెద్దపల్లి జిల్లా పూసల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని' విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుంటుపల్లి సమ్మయ్య, మంథని నియోజకవర్గ పూసల సంఘం నాయకుడు కావేటి సమ్మయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాల పరిధిలోని పూసల కులస్తులు, సంఘ బంధువులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణ రావు, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు వారు వెల్లడించారు. ఈ సమావేశంలో మంథని పూసల సంఘం నాయకులు కావేటి రాములు, చిన్నపెల్లి నరసయ్య, కావేటి శ్రీనివాస్, గుడ్ల గురువేష్, గుడ్ల శ్రీనివాస్, గుడ్ల సతీష్, చేని రవి, కావేటి పెద్ద రవి, కావేటి చిన్న రవి, చెరుకూరి రాజు, చేని నరేష్‌లతో పాటు పెద్ద ఎత్తున పూసల కులస్తులు, మహిళలు పాల్గొన్నారు.



పుచ్చకాయల్లో కల్తీ.. ఎలా గుర్తించాలంటే..?



వేసవి వచ్చిందంటే అసలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే ఆలోచనలో పడిపోతారు. ఉష్ణోగ్రత వల్ల వాతావరణంలో మార్పులు వస్తుంటాయి. ఎండ తీవ్రత పెరిగే కొద్దీ శరీరం చల్లదనాన్ని కోరుకుంటుంది. చల్లగా ఉండే ప్రదేశంలో ఉండాలని,చల్లగా ఉండే పదర్థాలనే తినాలి అనిపిస్తుంది. అందులో ముఖ్యమైనది పుచ్చకాయ.

వేసవి వచ్చిందంటే పుచ్చకాయ వంటి పండ్లకు డిమాండ్ పెరుగుతుంది. ఈ డిమాండ్ వల్ల కల్తీ చేసే ప్రమాదం కూడా పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని,ఆహార భద్రత విభాగం ప్రజలను పుచ్చకాయలు కొనేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచనలు జారీ చేసింది.కృత్రిమ రంగులతో కలిపిన కుళ్ళిపోయిన పుచ్చకాయల విక్రయాన్ని అరికట్టేందుకు భాగంగా, ఇటీవల తిరుప్పూర్‌లోని విక్రయ కేంద్రాల్లో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో అధికారులు 1,100 కిలోల లోపాలున్న పుచ్చకాయలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, నాణ్యత లేని 60 కిలోల పుచ్చకాయలను అధికారుల బృందం స్వాధీనం చేసినట్లు కూడా తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని,ఈ సీజన్‌లో సరైన పుచ్చకాయలను కొనడానికి 10 చిట్కాలను ఇక్కడ పేర్కొన్నారు. పుచ్చకాయ ఎలా ఉంది అని తనిఖీ చేయడానికి ఒక సులభమైన మార్గం దాని ఆకారాన్ని చూడటం. ఎల్లప్పుడూ ఒకే ఆకారంలో సమానమైన రూపంలో ఉన్న దాన్ని ఎంచుకోండి. ఆకారం లేదా పరిమాణంలో అసమానతలు అసమాన పక్వత లేదా సరైన పెరుగుదల పరిస్థితులు లేకపోవడాన్ని సూచిస్తాయి. ఇది పండు రుచి ఆకృతిని ప్రభావితం చేయవచ్చు. పుచ్చకాయ బయట తొక్కను పరిశీలించి, దానికి శక్తివంతమైన రంగులు మృదువైన, గట్టి ఆకృతి ఉన్నాయో లేదో చూడాలని కూడా సూచించబడింది. పండిన పుచ్చకాయ సాధారణంగా లోతైన ఆకుపచ్చ రంగులో ముదురు గీతలు లేదా మచ్చలతో ఉంటుంది. లేత రంగులో ఉన్న మెత్తని మచ్చలు ఉన్న పుచ్చకాయలను నివారించండి, ఎందుకంటే ఇవి చెడిపోవడాన్ని సూచించవచ్చు. భారత ఆహార భద్రత, ప్రమాణాల అధికార సంస్థ ప్రకారం, పుచ్చకా యను రెండు భాగాలుగా కోసి, పత్తిని తీసుకుని కొంత సమయం పుచ్చకాయపై రుద్దాలి. పుచ్చకాయ ఎరుపు రంగు నిజమైనదైతే, పత్తి బంతి ఎర్రగా మారదు. ఇది పుచ్చకాయ నిజమైనదని, దాని రంగుతో ఎటువంటి జోక్యం జరగలేదని చూపిస్తుంది. అలాగే, కొంతమంది విక్రేతలు పుచ్చకాయను ఎర్రగా కనిపించేలా ఇంజెక్షన్ చేస్తారు. కాబట్టి పత్తితో రుద్దినప్పుడు దాని రంగు ఎర్రగా మారుతుంది. పత్తి ఎర్రగా మారడం అంటే పుచ్చకాయలో ఇంజెక్షన్లు లేదా రసాయనాలు ఉపయోగించబడ్డాయని సూచిస్తుంది. ఇది మన ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి అలాంటి పుచ్చకాయలను తీసుకోవడం మానుకోండి. పండిన పుచ్చకాయ దాని పరిమాణానికి బరువుగా అనిపించాలి. ఎందుకంటే ఇది అధిక నీటి సాంద్రత, రసవంతమైనదని సూచిస్తుంది. పుచ్చకాయను ఎత్తి,దాని బరువును ఇతర సమాన పరిమాణంలో ఉన్న కాయలతో పోల్చండి. బరువైన పుచ్చకాయలు సాధారణంగా ఎక్కువ రసవంతంగా మరియు రుచికరంగా ఉంటాయి. పుచ్చకాయ ఉపరితలంపై చిన్న గోధుమ రంగు మచ్చలు లేదా గీతలు కనిపిస్తాయి. ఈ మచ్చలు పండులో అధిక చక్కెర సాంద్రత ఉందని అది తీపిగా రుచికరంగా ఉంటుందని సూచిస్తాయి. ఉత్తమ రుచి అనుభవం కోసం గుర్తించదగిన షుగర్ స్పాట్స్ ఉన్న పుచ్చకాయలను చూడండి.

నిపుణుల ప్రకారం, పుచ్చకాయ దిగువ భాగాన్ని, అంటే అది పెరుగుతున్నప్పుడు నేలపై ఉంచి బెల్లీ ని కూడా పరిశీలించాలి. పూర్తిగా పండిన పుచ్చకాయకు క్రీమీ లేదా బంగారు-పసుపు రంగు ఫీల్డ్ స్పాట్ ఉంటుంది. ఇది అది తీగపై పూర్తిగా పండినట్లు సూచిస్తుంది. పుచ్చకాయ ముక్కపై తెల్ల కాగితం లేదా టిష్యూ పేపర్‌ను రుద్ది, రంగులు కాగితానికి అంటుకోకపోతే రసాయనాలు లేవని నిర్ధారించుకోండి. కొన్నిసార్లు పుచ్చకాయలను గోడౌన్‌లలో నేలపై బహిరంగంగా నిల్వ చేస్తారు. ఇక్కడ ఎలుకలు వాటిని కొరుకుతాయి. బాహ్య గుర్తులపై దృష్టి పెట్టి, సంక్రమణ ప్రమాదాన్ని నివారించడానికి జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.


వేసవికి.. వేప విరుగుడు

వేసవి ఉక్కపోతకు చెమట ఎక్కువ పడుతుంది. సాయంత్రానికి శరీరమంతా తడిసి ముద్దవుతుంది. కాటన్ బట్టలు వేసుకున్నా.. కంపు వాసన కొడతాయి. ఫలితంగా దురద, దానివెంటే దద్దుర్లు ఇబ్బంది పెడతాయి. ఇక ఏవైనా చర్మ సమస్యలు ఉంటే.. అవి మరింతగా విజృంభిస్తాయి. వీటినుంచి ఉపశమనం పొందడానికి వేలకు వేలు పోసి.. రకరకాల క్రీములు కొనాల్సిన పనిలేదు. అవి వాడినా.. సమస్య పూర్తిగా పరిష్కారం కాదు. సహజ సిద్ధంగా, వీధుల్లో దొరికే 'వేపాకు'తోనే వీటికి చెక్ పెట్టొచ్చు. వేసవి సమస్యలను నివారించవచ్చు. మార్కెట్లో దొరికే ఖరీదైన క్రీములు, లోషన్లు అందరికీ ఉపశమనం కలిగించలేవు. సహజసిద్ధమైన దివ్యౌషధంగా పేరున్న వేపాకులు.. వేసవిలో వచ్చే అనేక సమస్యలకు పరిష్కారం చూపుతాయి. రూపాయి ఖర్చులేకుండా.. పూర్తిగా నిర్మూలిస్తాయి.


వేపనీటితో స్నానం..: ఒక కుండలో రెండు లీటర్ల నీటిని తీసుకొని, అందులో 15 నుంచి 20 తాజా వేపాకులు వేయాలి. ఈ నీటిని 10 నుంచి 15 నిమిషాలపాటు మరిగించాలి. నీరు వెచ్చగా ఉన్నప్పుడే.. స్నానపు నీటిలో కలపాలి. ఆ నీటితో స్నానం చేయడం వల్ల.. అనేక ప్రయోజనాలు కలుగుతాయి. వేపాకులకు బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను నాశనంచేసే సామర్థ్యం ఉంటుంది. వేపాకులు యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఫంగల్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి దురద నుంచి ఉపశమనాన్ని కలిగించడంతోపాటు ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ప్రతిరోజూ వేపనీటితో స్నానం చేయడం వల్ల చెమట కారణంగా శరీరం నుంచి వచ్చే దుర్వాసన తగ్గుతుంది. దురదతోపాటు దద్దుర్ల బాధ తప్పుతుంది. శరీరంలో ఉత్పత్తి అయ్యే బ్యాక్టీరియా నశించిపోతుంది. చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది.


వేపతో పసుపు..: చర్మ సమస్యలు కూడా ఉన్నట్టయితే.. వేసవిలో మరింత ఇబ్బంది పడాల్సి వస్తుంది. అలాంటివారు వేపాకులకు పసుపును కలిపితే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. 8 నుంచి 10 వేపాకులను మెత్తగా గ్రైండ్ చేసి.. అందులో అర టీస్పూన్ పసుపు కలపండి. ఈ పేస్ట్‌ను దురద ఎక్కువగా ఉన్న ప్రాంతంలో అప్లయి చేయాలి. 20 నిమిషాలపాటు అలాగే ఆరనిచ్చి.. గోరువెచ్చని నీటితో కడిగేయాలి. పసుపులో యాంటి సెప్టిక్ లక్షణాలు ఉంటాయి. ఇవి వేపతో కలిసి.. చర్మపు చికాకును తగ్గిస్తాయి. దురద నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ముఖ్యంగా తామర, సోరియాసిస్ లాంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

నడకే దివ్యౌషధం




జీవనశైలిలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్ల.. హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. 30 ఏండ్లకే గుండె జబ్బులను స్వాగతిస్తున్నారు. ఇలాంటివారు సరైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, నడకను దినచర్యలో భాగం చేసుకుంటే.. హృదయం తేలికపడుతుందని అంటున్నారు. రోజూ కనీసం అరగంట వాకింగ్ చేస్తే.. ఆరోగ్యాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని చెబుతున్నారు. గుండె జబ్బు వచ్చిందంటే.. వ్యాయామానికి దూరం అవుతుంటారు. కేవలం మందులు, ఆహారంలో జాగ్రత్తలతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అనుకుంటారు. వ్యాయామం చేస్తే గుండెపై భారం పడుతుందనీ, ఇట్టే అలసిపోతామని అనుకుంటారు. కానీ, హృద్రోగులకు నడకకు మించిన వ్యాయామం లేదు. మందులు, ఆహారంతోపాటు రోజూ అరగంట నడక వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మొదటి ఐదు నిమిషాలు చాలా నెమ్మదిగా నడవాలి. దీంతో వ్యాయామానికి శరీరం సిద్ధమవుతుంది. నిదానంగా వేగాన్ని పెంచుకుంటూ పోవాలి. మళ్లీ వేగాన్ని నెమ్మదిగా తగ్గించుకుంటూ రావాలి. అలాకాకుండా ఒకేసారి నడక వేగాన్ని తగ్గిస్తే.. తలతిరగడం లాంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఎక్కువ వేగంతో తక్కువ దూరం నడవడం కన్నా.. తక్కువ వేగంతో ఎక్కువ దూరం నడిస్తే మంచి ఫలితం ఉంటుంది. కడుపు నిండా తిన్న తర్వాత వాకింగ్ చేయడం అంతమంచిది కాదు.నడక వల్ల గుండె వేగంతోపాటు శ్వాసరేటు క్రమబద్ధంగా పెరుగుతుంది. రక్తంలో ఆక్సిజన్ స్థాయిలూ పెరిగి.. గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అవుతాయి. రోజూ అరగంట నడవడం వల్ల రక్తపోటు తగ్గడంతోపాటు, రక్తంలో గ్లూకోజ్ అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కండరాల సామర్థ్యం మెరుగవుతుంది.





బాధ్యతల్లో బందీ!



కార్పొరేట్ సంస్థల విజయాల్లో మహిళా నాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారు. అదే సమయంలో.. వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మాత్రం వెనకబడి పోతున్నారు. నాయకత్వ బాధ్యతల్లో ఉన్న మహిళలు.. ఆ విధుల్లో బందీలుగా మారుతున్నారు. అనేక మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఈ విషయాలను పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంస్థల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నవారి శ్రేయస్సును కార్పొరేట్ సంస్థలు గాలికి వదిలేస్తున్నాయని విమర్శిస్తున్నాయి. కార్పొరేట్ సంస్థలను విజయతీరాలకు చేర్చాలంటే ఎన్నో అడ్డంకులను అధిగమించాలి. మరెన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. ఈక్రమంలో నాయకత్వ స్థానాల్లో కీలకంగా ఉన్న మహిళలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారట. ఈ సమస్య కంటికి కనిపించకుండా.. చాపకింది నీరులా విస్తరిస్తున్నదట. ఫలితంగా, లేడీబాస్‌లు ఎక్కువగా బర్న్ అవుట్ అవుతున్నారు. ఈ సంక్షోభం.. భవిష్యత్తులో తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నదని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. మహిళలు ద్విపాత్రాభినయం చేయడమేనని చెబుతున్నారు. నాయకత్వ స్థానాల్లో ఉన్న మహిళలు.. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు ఊపిరి సలపని పనులతో సతమతం అవుతుంటారు. అదే సమయంలో ఇంటి బాధ్యతలను కూడా నిర్వహిస్తుంటారు. ఇక పురుషులతో పోలిస్తే.. మహిళా నాయకులపైనే అధిక అంచనాలు ఉంటున్నాయి. ఈ కారణం కూడా వారిపై ఒత్తిడిని పెంచుతున్నదని ప్రముఖ కన్సల్టింగ్ సంస్థలు నిర్వహించిన అధ్యయనాల్లో తేల్చాయి. ఉన్నత స్థానాల్లో ఉండే పురుషుల్లో 31శాతం మంది మెంటల్లీ బర్న్ అవుట్ అవుతుండగా.. మహిళల వాటా 43 శాతం ఉన్నదని వెల్లడిస్తున్నాయి. పెద్దస్థాయిలో పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న మహిళల్లో హృద్రోగాలు వచ్చే అవకాశం 50% ఎక్కువగా ఉన్నదని తేలింది. ఆందోళన, నిరాశలో కూరుకుపోయే ప్రమాదం పురుషులతో పోలిస్తే.. 1.6 రెట్లు ఎక్కువట. అధిక ఒత్తిడితో పనిచేసే మహిళల్లో నిద్రలేమి, జీవక్రియలు మందగించడం, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు కూడా తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బర్న్ అవుట్స్.. రక్తపోటు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా హెచ్చరిస్తున్నది. అయితే.. మహిళా నాయకుల్లో ఈ వర్క్ ఓవర్‌లోడ్, బర్న్ అవుట్‌ను పరిష్కరించడం కేవలం వ్యక్తిగత బాధ్యత కాదనీ, నేరుగా ఎదుర్కోవాల్సిన సంస్థాగత సవాలు అని అంటున్నారు మానసిక నిపుణులు. కార్పొరేట్ కంపెనీలు తమ మహిళా నాయకుల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి విశ్వసనీయ వ్యూహాలను అభివృద్ధి చేయాలని సూచిస్తున్నారు. సౌకర్యవంతమైన పని వసతులు, మానసిక ఆరోగ్య వనరులు, నిర్మాణాత్మక మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించాలని చెబుతున్నారు. చివరగా.. వ్యాపారంలో విజయం సాధించాలంటే.. దానికి నాయకత్వం వహించేవారి ఆరోగ్యంపైనా శ్రద్ధ చూపాలి. అందులోనూ మహిళలపై మరింత ఎక్కువ ఫోకస్ పెట్టాలి. వారి ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలు.. అగ్రశ్రేణి ప్రతిభను నిలుపుకోవడంతోపాటు మరింత స్థిరమైన అభివృద్ధిని సాధిస్తాయని నిపుణులు చెప్పుకొస్తున్నారు.



ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

అయితే ప్రోటీన్ల లోపం ఉందేమో చెక్ చేసుకోండి..!

మన శరీరానికి స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు రెండూ అవసరం అన్న విషయం విదితమే. ఈ క్రమంలోనే ప్రోటీన్లు స్థూల పోషకాల కిందకు వస్తాయి. అంటే ప్రోటీన్లను మనం నిత్యం ఎక్కువ మొత్తంలో తీసుకోవాలన్నమాట. ప్రోటీన్లు మన శరరీంలో అనేక విధులను నిర్వహిస్తాయి. ప్రోటీన్ల వల్ల జీవక్రియలు సరిగ్గా నిర్వహించబడతాయి. అలాగే కండరాలు అభివృద్ధి చెందుతాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. అయితే కొందరు నిత్యం కార్బొహైడ్రేట్లు లేదా కొవ్వులను అధికంగా తింటుంటారు. ప్రోటీన్లను సరిగ్గా తీసుకోరు. దీంతో ప్రోటీన్ల లోపం ఏర్పడుతుంది. ఇది వస్తే ప్రమాదంలో పడినట్లే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక ప్రోటీన్ల లోపం ఏర్పడకుండా చూసుకోవాలి. అయితే మన శరీరానికి ప్రోటీన్లు సరిగ్గా లభించకపోతే అప్పుడు మన శరీరం కొన్ని సంకేతాలను తెలియజేస్తుంది. అవేమిటంటే..

జుట్టు ఆరోగ్యం..: ప్రోటీన్లను సరిగ్గా తీసుకోకపోతే మన శరీరంలోని కండరాలకు శక్తి సరిగ్గా లభించదు. దీంతో కండరాలు బలహీనంగా మారి నొప్పి వస్తాయి. రోజూ మీరు చేసే చిన్న చిన్న పనులను కూడా చేయలేకపోతుంటారు. కండరాలను టచ్ చేస్తే చాలు తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఈ లక్షణాలు కనిపిస్తుంటే ప్రోటీన్ల లోపం వచ్చిందని అర్థం చేసుకోవాలి. అలాగే ప్రోటీన్ల లోపం జుట్టు ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపిస్తుంది. ప్రోటీన్ల లోపం ఉంటే జుట్టుకు పోషణ లభించదు. దీంతో జుట్టు వలుచగా మారుతుంది. బలహీనమవుతుంది. జుట్టు నిర్జీవంగా కనిపిస్తుంది. జుట్టు కుదుళ్లు కూడా బలహీనంగా మారి జుట్టు రాలుతుంది. ఈ లక్షణాలు కనిపిస్తున్నా కూడా ప్రోటీన్ల లోపం ఉందని అర్థం చేసుకోవాలి.

రోగ నిరోధక వ్యవస్థ..: మన శరీర రోగ నిరోధక వ్యవస్థ సాఫీగా పనిచేయాలంటే అందుకు ప్రోటీన్లు అవసరం అవుతాయి. అయితే ప్రోటీన్ల లోపం ఉంటే దాని ప్రభావం రోగ నిరోధక వ్యవస్థపై కూడా పడుతుంది. దీంతో ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఫలితంగా తరచూ దగ్గు, జలుబు, ఫ్లూ బారిన పడుతుంటారు. లేదా ఈ వ్యాధులు వస్తే ఒక పట్టాన తగ్గవు. నెలల తరబడి అలాగే ఉంటాయి. ఈ లక్షణాలు కూడా ప్రోటీన్ లోపాన్ని తెలియజేస్తాయి. అలాగే ప్రోటీన్ల లోపం ఉంటే శరీరానికి శక్తి సరిగ్గా లభించక తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. చిన్న పని చేసినా కూడా విపరీతంగా అలసిపోతారు. మెట్లు ఎక్కలేకపోతుంటారు. ఆయాసం వస్తుంది. శరీరంలో శక్తి స్థాయిలు తగ్గినట్లు అనిపిస్తుంది. బలహీనంగా మారిపోతారు. ఇవన్నీ ప్రోటీన్ల లోపం ఉందని చెప్పే లక్షణాలే.

నొప్పులు, వాపులు..: ప్రోటీన్ల లోపం ఉంటే ఉన్నట్లుండి సడెన్ గా బరువు పెరగడమో లేదా తగ్గడమో జరుగుతుంది. అధిక బరువు ఉన్నవారు బరువును తగ్గించుకోలేకపోతుంటారు. అలాగే పాదాలు, అర చేతులతోపాటు శరీరంలోని ఇతర భాగాల్లోనూ వాపులు కనిపిస్తాయి. ఆ ప్రాంతంలో నొక్కితే సొట్టపడి చర్మం లోపలికి పోతుంది. ఆయా భాగాల్లో విపరీతమైన నొప్పి ఉంటుంది. నొప్పిని భరించలేకపోతుంటారు. ప్రోటీన్ల లోపం కారణంగా శరీరంలో ద్రవాల అసమతుల్యత ఏర్పడి అలా జరుగుతుంది. కనుక ఈ లక్షణాలను కూడా ప్రోటీన్ల లోపంగానే భావించాలి. ప్రోటీన్ల లోపం ఉంటే గోర్లకు సరిగ్గా పోషకాలు లభించవు. దీంతో గోర్లు బలహీనంగా మారి విరిగిపోతుంటాయి. గోర్లు పలుచగా మారిపోతాయి. అలాగే కొందరి గోర్లు రంగు కూడా మారుతాయి. ఇలా పలు లక్షణాలను బట్టి ప్రోటీన్ల లోపం వచ్చిందని అర్థం చేసుకోవచ్చు. డాక్టర్ వద్దకు వెళితే సరైన చికిత్స అందిస్తారు. ప్రోటీన్ల లోపం పోవాలంటే ప్రోటీన్లు ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా పిడికిటి గోపాల్ చౌదరి పుట్టినరోజు వేడుకలు

అతిధిగా పాల్గొని ఆశీర్వదించిన బండి రమేష్

వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు



ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్‌పల్లి)

నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్లో ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని ఆశీస్సులు అందించి బర్త్డే కేకు కటింగ్ చేయించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య ,చలసాని నళినీకాంత్, రంగమోహన్. కిలారి బాబు చావా శ్రీనివాస్, శివా చౌదరి హరి ప్రసాద్ కళ్యాణ్,ఆదినారాయణఆలీ రమణ హరిప్రసాద్ నాయుడు పర్వేజ్ అశోక్ నవాజ్. పాల్గొన్నారు

ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి అఖిలపక్షం నుండి వైదొలగాలి

సిపిఐ(ఎం.ఎల్)చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి డిమాండ్

(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి, జవహర్‌నగర్)

రాంకీ చెత్త డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల ప్రజల పర్యావరణ పరిరక్షణ, జీవించే హక్కు, ఆరోగ్య భద్రత కొరకు గత ఐదు నెలలుగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత(జేఏసి) పోరాటకమిటి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలలో బాగంగా ప్రజలలో పెరిగిన చైతన్యాన్ని చూసి మేడ్చల్ ఎం.పి. ఈటేల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి పోటీపడి ఆమరణ దీక్షలు, సన్నాహక సమావేశ ప్రకటనలు ఇవ్వడాన్ని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి స్వాగతించారు.

మే-4, ఆ తర్వాత 24న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్షం, డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల భాదితులకు ఎలాంటి పరిష్కారం చూపని అఖిలపక్షంలో ఎమ్మెల్యే, ఎంపీ.లు ఉండనవసరం లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష బాధ్యతల నుండి వైదొలుగి పోతున్నట్లుగా ముందుగా ఈటెల రాజేందర్, మల్లారెడ్డి లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ రెండు మూడు రోజులలో వరుసగా వస్తున్న ప్రకటనల ద్వారా ప్రజలలో ఆశలు చిగురించాయని అన్నారు. స్వయంగా ఎంపినే డంపింగ్ యార్డు తొలగింపుకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏం చేయడానికైన సిద్దమని ప్రకటించిన నేపథ్యంలో డంపింగ్ యార్డుకు బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన కీలకమైన సెంట్రల్ పొల్యూషన్ బోర్డ్ అనుమతులను వెంటనే వెనుకకు తీసుకునేలా చేయాలని కోరారు. ప్రజల ప్రత్యక్ష బాగస్వామ్యం, ఉద్యమ బలోపేతానికి మరియు ప్రజలలో నెలకొన్న భయాలు, అపోహాలను తొలగించడానికి ఎమ్మెల్యే, ఎంపి లు నిజాయితీగా కలిసి పనిచేయాలని సూచించారు. లేనియెడల ఇది ప్రజల సమస్యపై ప్రేమ కాదు, రాజకీయ మైలేజీ కోసమే అనుకునే ప్రమాదం ఉందని స్పష్ట పరిచారు. భాదిత ప్రాంతాల ప్రజలు ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, అలాగని ఏ నాయకుడికి అనుకూలం కాదనే



విషయాన్ని ఎమ్మెల్యే, ఎం.పి. లు గ్రహించాలని కోరారు.

ప్రస్తుతం రాజకీయాలకు అతీతంగా డంపింగ్ యార్డు ఎత్తివేత మాత్రమే ఇక్కడి ప్రాంత ప్రజల తక్షణ అవసరంగా భావించి, ముందుకు వస్తే, ఎవరు దీక్ష చేసినా ప్రజలు స్వాగతిస్తారని పేర్కొన్నారు. అలాగని విడివిడిగా చేసి ప్రజలను విడగొట్టొద్దని, ఎన్నో ఏళ్ళుగా అటు ధమ్మాయిగూడ జేఏసి, ఇటు జవహర్ నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ పోరాట కమిటీ నుండి నేడు జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి(జేఏసి) వరకు పనిచేస్తున్న వివిధ రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలలను, పౌర-ప్రజాస్వామిక ఉద్యమ నేతలతో పాటు మీడియా మిత్రుల ఒకే బాగస్వామ్య ఐక్య నిర్మాణం కింద ఉద్యమ కార్యచరణ చేపట్టాలే ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎం.పి. ఈటేల సంయుక్తంగా కలిసి పనిచేయాలని అన్నారు.

భవాని ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం హంగర్గా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం భవాని ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. భవాని ఆదర్శ లయన్స్ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసిన కంటి వైద్య వాహనంలో గ్రామంలోని వృద్ధులు, మహిళలు, రైతులకు కంటి పరీక్షలు చేశారు. కంటి చూపు మందగించిన వారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేసి, శుక్లాలు ఉన్నవారిని గుర్తించి ఉచిత ఆపరేషన్ల కోసం నిజామాబాద్ లోని ఆసుపత్రికి తరలించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ"గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒకసారి కంటి




పరీక్ష చేయించుకోవాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్, నీరడి ఉదయ్ భాస్కర్, ఉప సర్పంచ్ గోపి ,పంచాయతీ కార్యదర్శి, లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లు రైతులకు న్యాయం జరిగేది ఎప్పుడు..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలో ని బయిల్ రైస్ మిల్లర్లు బ్రోకర్స్ కుమ్మక్కై బయటి వ్యాపారులను రానివ్వని రైస్ మిల్లర్లు క్వింటాలుకు రూ.3700 నుండి 3300 కు ధర దింపేశారని ఆవేదన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న కోటగిరి రైతులు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. కోటగిరి మండల కేంద్రంలో కొందరు రైతులు మీడియాతో మాట్లాడుతూ... రెండు రోజుల క్రితం సన్న వడ్లకు క్వింటాలకు రూ.3700 నుండి రూ.3800 ఉన్న ధరను ప్రస్తుతం రూ.3300 నుండి రూ.3400కు స్థానిక రైస్ మిల్లర్లు కుమ్మక్కై తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం వడ్లు కొంటామని రైస్ మిల్లర్లు చెప్పడంతో వరి కోశానని కోసిన తర్వాత రేట్లు తగ్గిపోయాయని చెబుతున్నారని సాధక్ అనే రైతు చెప్పారు. ఈసారి ధరలు ఆశించిన స్థాయిలో ఉండడంతో రైతులకు మంచి లాభాలు వస్తాయని అనుకుంటే ఇంతలో రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతులను దగా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం వడ్లకు రేటు పెరగడంతో గత సీజన్లో రూ.2200 రైస్ మిల్లర్లు కొన్న వడ్లకు ప్రస్తుతం బియ్యం తీసి రూ.8వేలకు క్వింటాలు బియ్యం అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. కొత్త వడ్లు రైస్ మిల్లులకు చేరకముందే బియ్యం ధరలు ఎలా పెంచుతారని రైతులు ప్రశ్నించారు. రైతులకు



ధర రూ.300 ఎక్కువ వస్తే ఓర్చుకోని రైస్ మిల్లర్లు గతసారి తక్కువ ధరకు కొన్న వడ్లకు బియ్యం తీసి రూ.8 వేల నుండి రూ.10 వేల రూపాయలకు క్వింటాలు బియ్యం ఎలా అమ్ముతారని దీని ద్వారా రైస్ మిల్లర్లకు కోట్ల రూపాయల లాభం వస్తుంది అని చెప్పారు. అలాంటి రైస్ మిల్లర్లు రైతులకు మాత్రం ధర ఎక్కువ వస్తే తగ్గించేందుకు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సాధక్, మామిడి సాయిలు, మామిడి శ్రీనివాస్, చిత్తరి శ్రీనివాస్, ఆకుల ప్రవీణ్,కర్నె పోశెట్టి,తోట సాయిలు,పత్తి శంకర్,పత్తి దత్తు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ పరిధిలోని పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించండి

చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్



(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి, జవహర్‌నగర్)

చంద్రపురి కాలనీ డివిజన్ పరిధిలోని పట్టభద్రులను ఓటర్లుగా ఎన్రోల్ చేయించాలని చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ చంద్రపురి కాలనీ పరిధిలోని హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో డివిజన్ పరిధిలోని డిగ్రీ పట్టబద్రుల ఓటర్లను ఎన్రోల్ చేయించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నందున ఈ మేరకు ఓటరు నమోదు కార్యక్రమం చురుగ్గా కొనసాగుతుందని ఈరోజు నుండి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని నాయకులకు సూచించారు ప్రతి ఒక్క నాయకుడు సుమారు 100 మంది డిగ్రీ పట్టభద్రులను తప్పనిసరిగా ఎన్రోల్ చేయించాలని తెలిపారు పట్టబద్రుల నమోదుకు చివరి తేదీ నవంబర్ ఆరవ తేదీ కావున ఆ తేదీ వరకు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పూర్తి సమయాని కేటాయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు..

జయశంకర్ కాలనీలో సప్తగిరి కంటి ఆసుపత్రి మొబైల్ క్లినిక్



(ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి, జవహర్‌నగర్)

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జవహర్ నగర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కీసర సర్కిల్ పరిధిలోని 21వ డివిజన్ చెన్నాపురం జయశంకర్ కాలనీలో ఇరుగదండ్ల విష్ణు ఆధ్వర్యంలో శుక్రవారం సప్తగిరి కంటి ఆసుపత్రి మొబైల్ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. కంటి పరీక్షల కోసం ఆసుపత్రులకు వెళ్లలేక వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన విష్ణు, సప్తగిరి కంటి ఆసుపత్రి సహకారంతో మొబైల్ క్లినిక్‌ను కాలనీకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 10 నుంచి 15 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఇరుగదండ్ల విష్ణు మాట్లాడుతూ.. కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు, ఆసుపత్రులకు వెళ్లలేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సప్తగిరి కంటి ఆసుపత్రి ద్వారా అవసరమైన వారు తదుపరి పరీక్షలు, చికిత్స పొందేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి జయశంకర్ కాలనీ అధ్యక్షుడు కృష్ణ, శ్రీనివాస్ ముకుందం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జర్నలిస్టులు విజయకుమార్, రఘు, కావ్య, అంజయ్యతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు. వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారి వద్దకే వైద్య సేవలను తీసుకురావడం అభినందనీయమని కాలనీవాసులు పేర్కొన్నారు..

ఎల్ నినో వాతావరణ ప్రభావంపై రైతులకు అవగాహన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజమాబాద్ జిల్లా పోతంగల్ మండలం కారేగాం గ్రామంలో శనివారం రోజున ఎల్ నినో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రతలు నెలకొనే అవకాశం ఉందని, దీనివల్ల వరి వంటి పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు నీటి ఎద్దడిని తట్టుకునే పంటలైన జొన్న, సజ్జ, మినుము, పెసర వంటి ప్రత్యామ్నాయ పంటలు వేయడం, నీటి పొదుపు పద్ధతులు పాటించడం ద్వారా నష్టాన్ని నివారించుకోవచ్చని సూచించారు.రైతులు వాతావరణ శాఖ



హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలని, వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ ఈ ఓ అరుణ్, స్థానిక సర్పంచ్ నరహరి సునీల్. సెక్రటరీ క్యా కప్ప , రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు గంగాపురికి చెందిన తాపీ మేస్త్రీ బొద్దుల మల్లయ్య అకాల మరణం తీరని లోటని స్థానిక బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం మల్లయ్య తొమ్మిదో రోజు కార్యక్రమం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ దుఃఖ సమయంలో ఆ కుటుంబానికి భరోసానిస్తూ, మల్లయ్య కుమారుడు బొద్దుల రాజుకు నిత్యావసర సరుకులను అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మల్లయ్య తాపీ మేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగించేవారని, అందరితో ఎంతో ఆప్యాయంగా, ప్రేమాభిమానాలతో మెలిగే వారని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులను శోకసంద్రంలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, దేవుడు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం మనందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బడికెల శ్రీనివాస్, ఆడిచర్ల సమ్మయ్య, సామల రమేష్, గడిపెల్లి శ్రీనివాస్, దూడపాక లింగయ్య, పుల్లె కృష్ణ, ఏగోలపు చిన్న సమ్మయ్య, ఎరుకల మనోహర్, కొండ లక్ష్మణ్, జంజర్ల సతీష్, కొండ వెంకటేష్, బుర్ల వెంకటేష్, తాటి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ బస్టాండ్ పార్కింగ్‌లో అడ్డగోలు దోపిడీ..

12 గంటలకు రూ.20 అని చెప్పి గంట దాటితేనే అధిక వసూళ్లు..



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం బోధన్ బస్టాండ్ పార్కింగ్ నిర్వాహకులు శనివారం రోజున అమాయక ప్రజలను నిలువునా దోచుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తూ సామాన్య ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గంట లేటైతే చాలు ఫైన్ బస్టాండ్ లోపల ఉన్న రేటు బోర్డు ప్రకారం ద్విచక్ర వాహనానికి 12 గంటలకు రూ.20 మాత్రమే వసూలు చేయాలి. కానీ అక్కడి సిబ్బంది మాత్రం 12 గంటలు దాటి ఒక గంట అయినా సరే పూర్తి రోజు చార్జీ అంటూ రూ.30 నుండి రూ.50 వరకు బలవంతంగా వసూలు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ఉదయం పనుల మీద వచ్చి సాయంత్రం లోపే వెళ్లాలంటే 12 గంటలు దాటుతోంది. గంట లేటైతే చాలు అధిక డబ్బు అంటూ అడ్డగోలుగా డబ్బులు లాగుతున్నారు. రశీదు అడిగితే ఇవ్వరు, ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తిస్తున్నారు" అని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బస్టాండ్ అధికారులు, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పార్కింగ్ టెండర్ నిబంధనలను పరిశీలించి, అధిక ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com